News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :172 | ఖమ్మం | గురువారం, జూలై 30, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- విపక్షాల నినాదాల మధ్య ఆమోదం
- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా

# రియల్టర్ల ఆగడాలకు చెక్!

- మార్ట్‌గేజ్ ధ్రువీకరణకు కొత్త పాలసీ సిద్ధం!
- మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో మార్ట్‌గేజ్ ఆస్తులు వెనక్కు
- పట్టణ ప్రణాళిక అధికారులు బిల్డింగ్‌ను తనిఖీ చేసి ఓసీ జారీ
- మార్ట్‌గేజ్ ధ్రువీకరణకు యూఎల్‌బీల బాధ్యత




హైదరాబాద్

హైదరాబాద్‌లో నగర జనాభా పెరుగుతున్నందున కుప్పలు కుప్పలుగా అపార్ట్‌మెంట్‌లు పుట్టుకొస్తునే ఉన్నాయి. ఇలా కట్టిందే ఆలస్యం అలా కొనుగోలు అవుతున్నాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది పలు మోసాలకు పాల్పడుతున్నారు. భవనంలో మౌలిక వసతులు పూర్తికాకున్నా తప్పుడు సర్టిఫికెట్లతో పురపాలక సిబ్బంది సాయంతో మార్ట్‌గేజ్ ఆస్తులను విడిపించుకుని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారు. ఇటీవల ఓ బిల్డర్ హైదరాబాద్‌లో ఈ తరహా మోసానికి పాల్పడ్డాడు. ఇకపై ఇలాంటి ఉల్లంఘనలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించడం కుదరదని తెలిపింది. ఇలాంటి మోసాలు ఎక్కువగా పుర, నగర పాలికల్లో ఉండే దిగువ స్థాయి అధికారులు, కొందరు బిల్డర్లు కుమ్మక్కై చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దాంతో మార్ట్?గేజ్? విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు పలు సంస్కరణలు తీసుకుని వచ్చింది. ఈ విధానాన్ని మొదట హైదరాబాద్?లోని మహానగర పరిధిలో చేయనున్నట్లు తెలుస్తోంది. దీన్ని ఒకటి,

వివరాలు 2లో..



## విద్యార్థులపై దాడులకు అమిత్ షానే కారణం-

- వారికి క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ
- సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- విద్యార్థులపై దాడికి అమిత్‌షాయే బాధ్యుడు
- రాహుల్‌గాంధీ ఆరోపణలు

## తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్
- తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన
- దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన




# పలు జిల్లాలో భారీ వర్షం



- మేడారం దర్శనానికి వచ్చిన కారుడ్రైవర్ గల్లంతు
- మంచిర్యాల జిల్లాలో గోడ కూలి నలుగురికి గాయాలు..వాగు దాటుతూ ఆదివాసీ మహిళ మృతి

మంచిర్యాల/ములుగు/ఖానాపూర్

తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ములుగు జిల్లాలో భారీ వర్షం కారణంగా పలు వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో పలు ఏజెన్సీ గ్రామాలకు బాహ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. వాజేడు మండల పరిధిలోని ఇసుక వాగు డైవర్షన్ రహదారిపై ప్రవహిస్తుండటంతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు వాగు అవతలి వైపున ఉన్న 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు వద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 10 మీటర్లకు చేరుకుంది. ? మేడారం సమ్మక్క, సారలమ్మల దర్శనానికి వచ్చిన హైదరాబాద్ ఘట్‌కేసర్‌కు చెందిన కారు డ్రైవర్ తిమ్మయ్య జంపన్నవాగులో వరద ఉధృతికి గల్లంతయ్యాడు. వెంకటాపురం(కె) మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టులోకి సామర్థ్యానికి మించి వరద చేరడంతో నాలుగు గేట్లను ఎత్తి దిగువకు

వివరాలు 2లో..



## 2028 నాటికి ఈవీ ఎయిర్ అంబులెన్స్, ట్యాక్సీలు

- రన్‌వే లేకుండానే టేకాఫ్, ల్యాండింగ్!
- నగరాల్లో అత్యవసర రోగులను రక్షించేందుకు ఎలక్ట్రిక్ ఎయిర్ అంబులెన్స్
- హెలికాప్టర్ల కంటే తక్కువ ఖర్చు
- హెలిప్యాడ్‌తో పనిలేకుండా ఇళ్ల పైకప్పుల పైనే ల్యాండింగ్?

## 'సర్'కు సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

- 3లోగా ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ 100% పూర్తిచేయాలి
- పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై కఠిన చర్యలు
- ఏఎస్డీ జాబితా తయారీలో బీఎల్‌ఏల సంతకాలు తప్పనిసరి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి స్పష్టీకరణ




హైదరాబాద్

ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు మాత్రమేనని, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం ఎస్ఐఆర్ ప్రక్రి య పురోగతి, డిజిటలైజేషన్‌పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడు తూ.. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఐదు రోజులు గడువు మాత్రమే ఉన్నందున, ఆగస్టు 3లోగా డిజిటలైజేషన్ ప్రక్రియ 100% పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 76% డిజిటలైజేషన్, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 90% వరకు పూర్తయిందని, ఖానాపూర్, బాలొండ,

వివరాలు 2లో..

# కల నిజమాయె విక్రమ్ వరమాయె

## విక్రమ్-1 ప్రయోగంలో కీలక పాత్ర పోషించిన ఇంజినీర్ సాయిధీరజ్




ఇటీవల అంతరిక్ష రంగంలో సత్తాచాటిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ 'స్కైరూట్ ఏరోస్పేస్'? గురించి తెలిసిందే. దేశీయ తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ ప్రయోగంలో మఠంపల్లికి చెందిన యువ ఇంజినీర్ సిరిగిరిశెట్టి వెంకట సాయిధీరజ్ భాగస్వామి అయ్యారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' అంతరిక్ష సంస్థ ఏవియానిక్స్ విభాగంలో హార్డ్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సాయిధీరజ్ తండ్రి వెంకటేశ్వరరావు మట్టపల్లి ఎన్‌సీఎల్ ఫ్యాక్టరీలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విరమణ చేశారు. తల్లి జయలక్ష్మి ప్రస్తుతం మఠంపల్లి మాంట్‌ఫోర్ట్ హై స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నారు.

**విక్రమ్-1 విజయవంతం కావడంతో**

శ్రీహరికోట నుంచి ప్రయోగించిన తొలి కక్ష్య రాకెట్ విక్రమ్-1లోని ప్రధాన విభాగం ఎఫెన్సీ జట్టులో సాయిధీరజ్ ప్రముఖ పాత్ర పోషించారు. ఆయన ఎన్‌సీఎల్ హై స్కూల్?లో పదో తరగతి వరకు చదివారు. ఆపై కోదాడ అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఈసీఈ పూర్తి చేశారు. తర్వాత డీఆర్‌డీవోలో కొంతకాలం కాంట్రాక్ట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించారు. అనంతరం స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలో ఉద్యోగంలో చేరారు. స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ 2018లో ప్రారంభమైందని సాయిధీరజ్ అన్నారు. 2022లో సబ్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగించారన్నారని చెప్పారు. 2026లో విక్రమ్-1 విజయవంతం కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు.

**శ్రీహరికోటలోనే మకాం**

విక్రమ్-1 రాకెట్ ప్రయోగంలో సాలిడ్ మోటార్ 1, 2, 3వ స్టేజీలో మా ఎఫెన్సీ జట్టు పని చేసిందని సాయిధీరజ్ అన్నారు. ఇందుకోసం శ్రీహరికోట లాంచ్ కాంపెయిన్‌లో నెల రోజుల పాటు ఉన్నామని ఆయన పేర్కొన్నారు. రాకెట్? నింగిలోకి ఎగిశాక నాజిల్ యాక్చులేషన్‌లో మొదటి మూడు దశలు కీలకం అని వ్యాఖ్యానించారు. దీంతో స్టేజీల వారీగా 50 మంది వరకు ఉన్న మేము ప్రతి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించామని వెల్లడించారు. రోజూ దాని పని తీరును పరీక్షిస్తూ సీనియర్ల సలహాలు తీసుకునేవాళ్లమని చెప్పుకొచ్చారు. డీఆర్‌డీవోలో పని చేసిన తనకు 'స్కైరూట్ ఏరోస్పేస్' ఎన్నో అనుభవాలను నేర్పించిందని పేర్కొన్నారు.

**ప్రయత్నాలు కొనసాగిస్తే**

విద్యార్థి దశలోనే ఇస్రోలో రాకెట్ సైంటిస్ట్ కావాలని కలలు కనేవాడినని సాయిధీరజ్ చెప్పారు. ఆ స్వప్నం ఈ రూపంలో నెరవేరిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఒకసారి ఇస్రోలో జరిగిన ఇంటర్వ్యూలో ఎంపిక కాలేదని అన్నారు. అయినా నిరుత్సాహ పడకుండా తన ప్రయత్నాలను కొనసాగించినట్లు వెల్లడించారు. స్కైరూట్ సంస్థ తనకి అవకాశం ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే తన ఆశయాన్ని నెరవేర్చుకున్నట్లు స్పష్టం చేశారు. అంతరిక్ష రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకునే భాగ్యం కలిగిందన్నారు.

# రేషన్‌కార్డ్‌దారులకు తీపికబురు చెప్పిన కేంద్రం మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ



రేషన్‌కార్డ్ లబ్ధిదారులకు కేంద్రప్రభుత్వం తీపికబురు చెప్పింది. మరోసారి మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ సన్నాహాలు చేస్తోంది. కేంద్రం ఆదేశాల మేరకు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అక్టోబర్ వరకు కేటాయించిన ఆహార ధాన్యాలు ముందుగా అందజేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రారంభించి 31వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఇప్పటికే చౌక ధరల దుకాణాలకు బియ్యం సరఫరాకు వ్యూహాలు రచిస్తోంది. ఒకే నెలలో మూడు మాసాల కోటా పంపిణీ చేయాలంటే తాము తీవ్ర ఒత్తిళ్లు, సాంకేతిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని రేషన్ డీలర్లు ఆందోళన చెందుతున్నారు.

**మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ**

ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రం ప్రభుత్వం నిర్ణయించింది. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించిన రేషన్ బియ్యం లబ్ధిదారులకు ఒకేసారి కేంద్రం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా సూపర్ ఎల్‌నినో ద్వారా ఉత్పన్నమైన తీవ్ర వర్షాభావం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, గోదాముల్లో పేరుకుపోయిన నిల్వలు వంటి సవాళ్ల నేపథ్యంలో ఒకేసారి మూడు నెలల కోటా ఇవ్వాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది.

**మూడు విడతల్లో బియ్యాన్ని చేరవేసేలా**

రాష్ట్రంలో ఉన్న 1.06 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 2.15 లక్షల మెట్రిక్ టన్నులు పైగా బియ్యం పంపిణీ చేయనున్నారు. మండల స్థాయి స్టాక్ పాయింట్లు నుంచి షాపులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా చిన్న దుకాణాలకు ఒకేసారి పెద్ద షాప్‌లకు రెండు లేదా మూడు విడతల్లో బియ్యాన్ని చేరవేసేలా చూస్తున్నారు. ఆగస్టు 1 నుంచి మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి విడుదల చేస్తుండటంతో తమకు శ్రమ, ఒత్తిడి, కూలీల కొరత అధికమవుతుందని డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పంపిణీ విజయవంతం చేస్తాం**

రేషన్ బియ్యం పొందడానికి ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. ఈ అంశం పూర్తయితేనే రేషన్ అందేలా జాతీయ సమాచార వ్యవస్థ తమ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసింది. కేంద్రం గత రెండేళ్లుగా ప్రచారం చేస్తున్నప్పటికీ ఇంకా 39 శాతం ఈ-కేవైసీ చేయించుకోకపోవడంతో గ్రామీణ స్థాయిలో ప్రచారం కల్పించి 100 శాతం పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. పౌరసరఫరాల శాఖకు సహకరించి 3 నెలల బియ్యం పంపిణీ విజయవంతం చేస్తామని రాష్ట్ర రేషన్ దుకాణాల డీలర్‌ల సంఘం ప్రకటించింది.

**ఈ-కేవీసీ చేయించుకోని పక్షంలో**

లబ్ధిదారులు మూడు నెలల కోటా కోసం ఎలక్ట్రానిక్ పాయింట్ యంత్రంలో నిబంధనల ప్రకారం వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. కానీ, ఎవరైనా ఈ-కేవీసీ చేయించుకోని పక్షంలో చేయించుకోకపోయినట్లయితే ఆ రేషన్ కార్డు ఆగిపోవడం లేదా, తొలగించే అవకాశం ఉంటుందని తెలుస్తుంది.

# డ్రగ్స్‌కు అడ్డుకట్ట వేద్దాం, యువతను కాపాడుదాం

## కిమ్స్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్



యువత మాదకద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ సీతారామ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం హైదరాబాద్?లోని కిమ్స్ హాస్పిటల్స్-ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, మద్యం తదితర వ్యసనాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**చిన్న వయసులోనే మాదకద్రవ్యాలకు బానిస**

సోషల్ మీడియా ప్రభావం, చెడు స్నేహాల కారణంగా కొందరు యువత చిన్న వయసులోనే మాదకద్రవ్యాలు, మద్యానికి బానిసలవుతున్నారని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ సీతారామ్ అన్నారు. వ్యసనాలు ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచి, మంచి విలువలు అలవర్చాలని సూచించారు.

విద్యార్థి దశ నుంచే బాధ్యతాయుతంగా మెలగాలి

ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయవాది కవిత యాదవ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని కవిత అన్నారు. విద్యార్థి దశ నుంచే బాధ్యతాయుతంగా మెలగాలని చెప్పారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ఉజ్వల భవిష్యత్తుకు చదువు ఒక్కటే మార్గం : కిమ్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. మణిమాల రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును మాదకద్రవ్యాలకు పనంగా పెట్టవద్దన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు చదువు ఒక్కటే మార్గం అన్నారు. చెడు స్నేహాలతో మద్యం, ధూమపానం, మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దన్నారు.

వ్యసనరహిత భారత్? నిర్మాణం

భాగ్యనగరంలో మాదకద్రవ్యాల వ్యసనానికి సంబంధించిన కేసుల గణాంకాలు, వాటిని అదుపు చేసే విధానాల గురించి వివరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యం మాదకద్రవ్యాలు, మద్యం తదితర వ్యసనాల నుంచి ప్రజలను దూరంగా ఉంచి, అవగాహన, చికిత్స, పునరావాసం, సమాజ భాగస్వామ్యంతో వ్యసనరహిత భారతదేశాన్ని నిర్మించడమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో కేఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ప్రిన్సిపల్స్ డా.ఐ.వెంకటేశ్వర్లు, డా.ప్రసూన, ప్రొ.రెడ్డి రాణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సర్'కు సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

-మొదటిపేజీ తరువాయి

ఎల్లారెడ్డి, హుజూర్‌నగర్, నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల, బోథ్ నియోజకవర్గాల్లో 100% డిజిటలైజేషన్ పూర్తయిందని చెప్పారు.

**పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ వేగం మందగించినట్టు సీఈవో పేర్కొన్నారు. శేరిలింగంపల్లి, రంగారెడ్డి, మేడ్చల్, జీహెచ్‌ఎంసీ పరిధిలోని అర్బన్ ప్రాంతాలతోపాటు నిజామాబాద్, వరంగల్, ఖమ్మం పట్టణ ప్రాంతాల్లో డీఈవోలు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా ప్రక్రియను ముగించాలని స్పష్టంచేశారు. ఎన్యుమరేషన్ ఫారాలను అప్‌లోడ్ చేసేటప్పుడు పేర్లలో తప్పులు దొర్లకుండా బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఓటర్లలో మరణించిన, ఇల్లు మారిన, అందుబాటులో లేనివారి(ఏఎస్డీ) జాబితా సిద్ధంచేసేటప్పుడు అన్ని రాజకీయ పార్టీల బీఎల్‌ఏల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

## తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (యశ్రా=దీ) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ప్రాఖీ), ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఈ మేరకు టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు**

తాజా నోటిఫికేషన్ల ప్రకారం, అత్యధికంగా పోలీసు శాఖలోనే పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 148 సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్లు (రా×), 14 రిజర్వ్ ఎస్సై (సా=), 12 రిజర్వ్ ఎస్సై, 3 రిజర్వ్ ఎస్సై, 23 అసిస్టెంట్ ఎస్సై (ఫ్రీదీ), 24 పోలీస్ కానిస్టేబుల్, 20 పోలీస్ కానిస్టేబుల్ డ్రైవర్ 7 పోలీస్ కానిస్టేబుల్ మెకానిక్ (గుూ) పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. రెండో నోటిఫికేషన్ కింద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో 1,380 కానిస్టేబుల్, 44 ఎస్సై పోస్టులను భర్తీ చేయబోతున్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ ు సివిల్ డిఫెన్స్ విభాగంలో 751 ఫైర్ ఫైటర్లు, 39 స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇక జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగంలో 14 డిప్యూటీ జైలర్ (పురుషులు), ఒక డిప్యూటీ జైలర్ (మహిళ), 196 వార్డర్ (పురుషులు), 12 వార్డర్ (మహిళ) ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు.

**అభ్యర్థులకు కీలక సూచనలు**

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్లలోని వివరాలను క్షుణ్ణంగా చదివి, అర్హతలను నిర్ధారించుకున్న తర్వాత అధికారిక వెబ్‌సైట్ స్త్రజూతీఎ.అఅ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా, అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందే సివిల్ సర్జన్‌తో వైద్య పరీక్షలు చేయించుకుని, తాము నిర్దేశిత శారీరక, వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నామో లేదో నిర్ధారించుకోవాలని ఆయన హితవు పలికారు. దీనివల్ల తదుపరి దశలో నిరాశకు గురికాకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు.

## పలు జిల్లాలో భారీ వర్షం

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేస్తున్నారు.


**ప్రాణహితకు పోటెత్తిన వరద**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వాగులు, వంకలు పొంగుతున్నాయి. మహారాష్ట్ర నుంచి ప్రాణహితకు వరద పోటెత్తుతోంది. కడెం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో పెరుగుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో వట్టివాగు ప్రాజెక్టు 6వేల క్యూసెక్కుల నీరు చేరడంతో మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సింగరేణికి శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఆలుగామలో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో గోడ కూలడంతో నిద్రిస్తున్న ఆత్రం మాంతయ్య, ఆయన భార్య లక్ష్?మ, కొడుకులు అజయ్, అనిల్‌కు గాయాలయ్యాయి. వీరు చెన్నూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని చామ న్పల్లి గూడేనికి చెందిన మర్సుకోల పారుబాయి తన భర్త మధుకు సంబంధించిన వృద్ధాప్య పింఛన్ తీసుకోవడానికి ఎర్వచింతల్‌లోని పంచాయతీ కార్యాలయానికి అతడితో కలిసి వాగు దాటి వెళ్లింది. పింఛన్ తీసుకున్న అనంతరం నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడం కోసమని మధు గ్రామంలోకి వెళ్లాడు. ఈ సమయంలో భారీ వర్షం కురవడంతో అక్కడే ఆగిపోయాడు. భర్త గూడేనికి వెళ్లిపోయాడని భావించిన పారుబాయి ఒంటరిగా వాగు దాటేందుకు ప్రయత్?నంచింది. మధ్యలోకి వ చ్చిన తర్వాత ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో నీటిలో కొట్టుకుపోయి గల్లంతైంది. వర్షం తగ్గిన తర్వాత గూడేనికి చేరుకున్న మధు తన భార్య కనిపించకపోవడంతో గ్రామస్తులతో కలిసి బల్లివాగులో గాలింపు చేపట్టారు. కొంతసేపటి తర్వాత పారుబాయి(47) మృతదేహం లభ్యమైంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. నిజామాబాద్ పట్టణంలోని చంద్రశేఖరకాలనీలోగల ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నీరు నిలవడంతో విద్యార్థులు ఇబ్బందిపడ్డారు. శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులలోకి స్వల్పంగా ఇన్‌ఫ్లో వస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ భారీ వర్షం కురి సింది. జగిత్యాల జిల్లాలో వాగులువంకలు పొంగిపొర్లాయి. జిల్లాకేంద్రం శివారులోని వెంకటాద్రినగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. కాలనీవాసులను మున్సిపల్ అధికారులు జేసీబీ సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## రియల్టర్ల ఆగడాలకు చెక్

-మొదటిపేజీ తరువాయి

రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం.



**మార్టిగేజ్ దేనికి వర్తిస్తుంది?**

240 చదరపు గజాల్లో లేదంటే అంతకు పైబడిన స్థలాల్లో నిర్మించే భవనాలు, మూడు అంతస్తుల కన్నా ఎక్కువగా నిర్మించే అపార్ట్?మెంట్లకు మార్ట్?గేజ్? నిబంధన వర్తిస్తుంది. అయితే నిర్మాణ విస్తీర్ణంలో పది శాతం ప్రాంతాన్ని స్థానిక సంస్థ పేరుపై సబ్? రిజిస్ట్రార్? ఆఫీస్?లో తాకట్టు పెట్టాలి. భవన నిర్మాణం అంతా పూర్తయ్యాక పట్టణ ప్రణాళిక అధికారులు బిల్డింగ్?ను తనిఖీ చేస్తారు. ప్రమాణాల మేరకు అన్ని నిబంధనలు పాటించినట్లు నిర్ధారణకు వస్తేనే ఓసీ జారీ చేస్తారు. ఈ ఓసీ ఆధారంగా స్థానికి సంస్థలు తాకట్టులో ఉన్న స్థలాన్ని విడుదల చేస్తారు. ఈ విధంగా సబ్? రిజిస్ట్రార్? ఆఫీస్?లో తాకట్టు ఆస్తిని సంబంధిత యజమానికి ఇస్తారు. ఈ క్రమంలో ఏవైన ఉల్లంఘనలు ఉంటే తాకట్టు పెట్టిన ఆస్తిని జప్తు చేసేందుకు స్థానిక సంస్థలకు అధికారం ఉంటుంది. ప్రస్తుతం మహానగర పరిధిలో ఆమోదించిన ప్లాన్?కు భిన్నంగా సెట్?బ్యాక్? లేదా అదనపు పోర్షన్?లు నిర్మిస్తున్నారు. ఇలా నిర్మించటం వల్ల డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ లోడ్, తాగునీటి సరఫరాపై ప్రభావం పడుతోంది.

**బాధ్యులుగా కమిషనర్లు**

మార్ట్?గేజ్? రిలీజ్?కు జారీ చేసే ధ్రువీకరణను అప్పుడు పట్టణ ప్రణాళిక అధికారులు చేస్తుండేవారు. కానీ ప్రస్తుతం ఆ బాధ్యతను పట్టణ స్థానిక సంస్థల(యూఎల్‌బీ) కమిషనర్లకు ఇచ్చారు. సర్టిఫికెట్లను ఇకపై ఆన్?లైన్?లో పూర్తి చేసి స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు పంపాల్సి ఉంటుంది. దీనివల్ల మోసాలకు పాల్పడే వారికి చెక్? పడనుంది. ఈ విధానం కోసం రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో ఓ మాడ్యూల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు.

## బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

| ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



**పాలకుర్తి,సి కే న్యూస్ :** బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఓటరు జాబితా సవరణలను పారదర్శకంగా, సకాలంలో పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బీఎల్ఏలకు సూచించారు. పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం తొర్రూరు మండల, పట్టణ బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్ఏలు) నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. కొత్తగా అర్హత పొందిన ఓటర్ల పేర్ల నమోదుతో పాటు ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి బీఎల్ఏలు వెన్నెముకలుగా పనిచేస్తూ ప్రతి బూత్‌లో సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల, పట్టణ ఇన్‌చార్జులు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాన్ని లెక్కచేయని ఎమ్మెల్యే పర్యటన

| మన్నహాడ్‌లో రూ.30 లక్షల పనులకు శంకుస్థాపన



**పాలకుర్తి,సి కే న్యూస్ :** దేవరుప్పుల మండలంలోని మన్నహాడ్ గ్రామంలో కురుస్తున్న జోరు వానను సైతం లెక్కచేయకుండా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తన పర్యటనను కొనసాగిస్తూ రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రెయిన్ మరియు మహిళా భవనం నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళల సాధికారత కోసం మహిళా భవనాల నిర్మాణం, గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి రంగాల్లో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కురుస్తున్న జోరు వానను కూడా లెక్కచేయకుండా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పర్యటనను కొనసాగిస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తుందని, పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావెర అనిల్ కుమార్ , సర్పంచ్ పారుపల్లి బాలమ్మ శ్రీనివాస్, యాకయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘన ప్రారంభం...



**సీ కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 29:** తెలంగాణ రాష్ట్ర ఆథరైజ్డ్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఊకె శేఖర్ బుధవారం భద్రాచలం మండలంలో ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ డీలర్ల సంక్షేమం, సంఘం బలోపేతమే లక్ష్యంగా ప్రతి రేషన్ డీలర్ సభ్యత్వం పొందాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండలాల ఆథరైజ్డ్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు, రేషన్ డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు భూక్యా సందీప్‌తో పాటు భూక్యా లక్ష్మణ్, జీ. రమేష్, ఎస్. రాంబాబు, వి. వీరయ్య, భూక్యా సాయి కౌశిక్, కె. రమాదేవి, పి. సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి బీఎల్ఏల పనితీరుపై ఎమ్మెల్యే సమీక్ష

**పాలకుర్తి, సి కే న్యూస్ :** రాయపర్తి మండల బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) పనితీరుపై పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా నిర్వహణ, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఇంటింటి సర్వేను క్షుణ్ణంగా నిర్వహించి కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, మార్పులు, చేర్పులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో బీఎల్ఏల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చింతకాని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అల్పాహారం కార్యక్రమం ని ప్రారంభించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల కేంద్రం లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అల్పాహార పథకం కింద చింతకాని ప్రాథమిక పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ప్రారంభించారు

అనంతరం విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ చేపట్టిన అల్పాహార పథకం ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, వార్డు మెంబెర్స్ కిలారు బాబురావు, పొనుగోటి బాబు, వేముల ఆకాష్, రహీమ్ తుల్లా గంధసిరి లలిత, టిడిపి నాయకులు మల్లెల సత్యనారాయణ, కూచిపూడి సతీష్,షేక్ జానీ మియా, సిపిఎం నాయకులు దేశ బోయిన ఉపేందర్, కోలా నాగేశ్వరావు,సిబ్బంది, స్కూలు పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల స్నేహానికి నిలువెత్తు నిదర్శనం.. స్నేహితుడికి రూ.1 లక్ష విలువైన పాడి గేదె బహుమతి

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నేటి కాలంలో స్వార్థం పెరిగిపోతున్న తరుణంలో చిరకాల స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఘటన చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఖమ్మం పట్టణానికి చెందిన సీతాపతి తన చిన్ననాటి స్నేహితుడు ఇజం జాన్సీకోములు కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి, వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో సుమారు రూ.1 లక్ష విలువైన పాడి గేదెను బహుమతిగా అందజేశారు.గ్రామ సర్పంచ్ సమక్షంలో గేదెను అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు సీతాపతి చేసిన సహాయాన్ని అభినందిస్తూ, ఇలాంటి స్నేహబంధాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పాడి గేదె ద్వారా



కుటుంబానికి శాశ్వత ఆదాయ వనరులు ఏర్పడి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడుతుందని, గ్రామస్తులు, అభిప్రాయపడ్డారు. అభినందనలు తెలియజేశారు

## ఎల్ నినో ప్రభావంతో, రైతులకు ప్రత్యామ్నాయ పంటల పై అవగాహన సదస్సు





**జులై 28 (సీ కే న్యూస్) చేగుంట**
చేగుంట మండల్ చందాయి పేట గ్రామంలో బుధవారం నిర్వహించిన, ఎల్ నీనో కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ హాజరై వారు మాట్లాడుతూ,ఎల్ నినో వస్తే వర్షాలు తగ్గి కరువు వచ్చే ఛాన్స్ ఉంటుంది. వరి అంటేనే, నీళ్లు ఎక్కువ తాగే పంట,అందుకే వ్యవసాయ శాఖ రైతులకు సలహా ఇస్తుంది.

వరి ఇతర పంటలు, తేడా ఏమిటంటే వరి ప్రత్యామ్నాయ పంటలకు నీళ్లు ఎకరాకు 25-30 లక్షల లీటర్లు
కాలం 120-140 రోజులు 90-110 రోజులు
రిస్క్ వర్షం లేకపోతే పూర్తి నష్టం , ఎల్ నినో సమయంలో వేయాల్సిన పంటలు: మొక్కజొన్న 90 రోజుల్లో చేతికి వస్తుంది. నీళ్లు తక్కువ. పశువుల దాణా మార్కెట్ డిమాండ్ ఉంది. పప్పు ధాన్యాలు కందులు, పెసలు, మినుము భూమిలో నత్రజని పెంచుతాయి. వర్షం తక్కువైనా పండుతాయి.ఎంఎస్ పి కూడా మంచిది. ఆయిల్ సీడ్స్ వేరుశెనగ, నువ్వులు,ఆముదం పొడి భూములకు బెస్ట్. నూనె ధరలు బాగుంటాయి.

సిరి ధాన్యాలు జొన్న, సజ్జ, కొర్రలు పోషక పంటలు, చాలా తక్కువ నీళ్లు చాలు. ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తుంది, కూరగాయల పండ్ల తోటలు బోరు ఉంటే డ్రిప్ తో బెండ, టమాటా, బొప్పాయి వేయొచ్చు. రాబడి ఎక్కువ,

ఇలా మారితే రైతుకు లాభం

నీటి ఆదా, బోరు ఎండిపోయే రిస్క్ తగ్గుతుంది అప్పు తగ్గుతుంది, వరికి ఎరువులు, పురుగుల మందు ఖర్చు ఎక్కువ, వరి వద్దు అని కాదు.నీళ్లు ఎంత ఉన్నాయి అని లెక్క వేసుకొని పంట ఎంచుకోవాలి.

బోరులో నీళ్లు బాగా ఉంటే వరి వేయొచ్చు. లేకపోతే తక్కువ నీటి పంట బెటర్.

మీ ప్రాంతంలో నేల ఏ రకాన్ని బట్టి దాని ప్రకారం ఏ పంట బెస్ట్ అని కూడా తెలుసుకోవచ్చు అన్నారు, అందుకు మీరు వరి పంటకు బదులుగా ఇతర పంటలు సాగు చేసుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబ, కార్యదర్శి కృష్ణ, చేగుంట మండల్ మార్కెట్ కమిటీ మెంబర్ ఎండి ముజామిల్, అన్నం ఆంజనేయులు, వార్డ్ మెంబర్స్, మహేష్, రైతులు ఆనందాస్ ఆంజనేయులు, బాసరాజు, శోభన్, జ్యోతి రమ్య, కవిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న బి.యస్.కేశవ్

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ సమీపంలో గల శ్రీ సాయిగీత మందిరంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా బి.యస్.కేశవ్ హాజరై సాయిబాబ ఆలయంలో స్వామి వారికీ ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాలభిషేకం చేసి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.



## బిఎల్ఓ లను సన్మానించిన, కాంగ్రెస్ నాయకులు,






**జూలై 28 సీ కే న్యూస్ చేగుంట :**చేగుంట మండల్ కరీంనగర్ రాంపూర్ గ్రామల సర్ ఫామ్ 100% శాతం పూర్తి చేసినందుకు, బూత్ నెంబర్ 239, రాంపూర్ బిఎల్ఓ, ఉప్పల రామ్ కుమారి, బూత్ నెంబర్ 240, కరీంనగర్ బిఎల్ఓ గుగులూరి శాంత, లను, రాంపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సిహెచ్ అశోక్ ఆధ్వర్యంలో వారిని శాలువతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధిరాములు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే శ్రీనివాస్, కరీంనగర్ సీనియర్ నాయకులు, శంకర్, కే, తిరుపతి పాల్గొన్నారు,

## ఏదుల మండలానికి నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం మంజూరు

| రూ.2.25 కోట్లతో నిర్మాణానికి పరిపాలనా అనుమతి
| ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హర్షం



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**వనపర్తి నియోజకవర్గంలోని ఏదుల మండలానికి తెలంగాణ ప్రభుత్వం నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేసింది. ప్రస్తుతం అద్దె భవనం/శిథిలావస్థలో కొనసాగుతున్న కార్యాలయానికి శాశ్వత భవనం నిర్మించేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతి జారీ చేసింది.

ఈ మేరకు రూ.2.25 కోట్లతో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి +.ా.ౕ.చీశీ.428 ప్రకారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏదుల మండల ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. నూతన భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రజలకు ఒకే చోట మరింత మెరుగైన ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారం రాథోడ్.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 29:** జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ తుకారం రాథోడ్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రైవేట్ క్లినిక్‌లలో కుక్కకాటు (యాంటీ రేబిస్) వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే కుక్కకాటు కేసుల పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సంబంధిత వివరాలను ఆసుపత్రుల నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని ఆదేశించారు.

ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లను ప్రతి రెండు వారాలకు ఒకసారి తనిఖీ చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హాస్టల్ సిబ్బందికి పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు వంట చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి జ్వరం, విరేచనాలు, వాంతులు, దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే వైద్యాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి చికిత్స అందించాలని ఆదేశించారు.

ప్రతి మంగళవారం, శుక్రవారం యాక్షన్ ప్లాన్ ప్రకారం చేపట్టే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి వారాంత నివేదికలను సమర్పించాలని, వాటి ఆధారంగా వ్యాధులు అధికంగా నమోదవుతున్న గ్రామాలను గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రోగ్రాం అధికారులు తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి సీజనల్ వ్యాధుల నివారణ, టీకాల కార్యక్రమం, ఎన్సీడీ స్క్రీనింగ్, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ( పి ఎం ఎస్ ఎం ఏ) ఆరోగ్య మహిళ, సికిల్ సెల్ స్క్రీనింగ్, టీబీ అనుమానితుల గుర్తింపు, మందుల పంపిణీ తదితర కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించిన డీఎంహెచ్‌వో, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పదోన్నతితో బాధ్యతలు పెరుగుతాయి: జిల్లా ఎస్పీ సునిత రెడ్డి




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**

హెడ్ కానిస్టేబుళ్లకు హోదా చిహ్నాలు అలంకరించిన ఎస్పీ

నిజాయితీ, క్రమశిక్షణతో ప్రజాసేవ చేయాలని సూచన

పోలీసు శాఖలో పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదని, ప్రజాసేవలో మరింత బాధ్యతను స్వీకరించినట్లేనని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. పేర్కొన్నారు.

బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన రాజ గౌడ్, నాగేశ్వరరావు, పానుగల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన లక్ష్మీ నర్సమ్మ, రాంగోపాల్ వర్మ, పెబ్బేరు పోలీస్ స్టేషన్‌కు చెందిన నాగరాజు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు పొందారు.

ఈ సందర్భంగా ఎస్పీ వారికి హెడ్ కానిస్టేబుల్ హోదా చిహ్నాలను అలంకరించి అభినందించారు. పదోన్నతి శాఖ తమపై ఉంచిన విశ్వాసానికి గుర్తింపని, హోదా పెరిగిన కొద్దీ బాధ్యత కూడా పెరుగుతుందని అన్నారు.

ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కుల పరిరక్షణ పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్న ఎస్పీ, ప్రతి పోలీసు అధికారి చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేస్తూ ప్రజలతో మర్యాదగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన, సేవా తత్వంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో "పులుల సంరక్షణపై" అవగాహన-- కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వంశీకృష్ణ యాదవ్

**సికే న్యూస్ కొత్తగూడ మండల (పతినిధి: దుర్గం మురళి జూలై 29:** అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడ మండలంలోని ఆశ్రమ



ఉన్నత పాఠశాలలో "పులుల సంరక్షణ -- అడవులకు వాటి ప్రాముఖ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విశేష ఉత్సాహంతో పాల్గొని పులుల పరిరక్షణపై తమ అవగాహనను, ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు.

పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయగా, పాల్గొన్న మిగతా విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వంశీ మాట్లాడుతూ, పులులు అడవుల సమతుల్య వ్యవస్థకు అత్యంత కీలకమైన జీవులని అన్నారు. పులులు ఉంటేనే అడవులు ఆరోగ్యంగా ఉంటాయని, అడవులు బాగుంటేనే ప్రకృతి సమతుల్యత, వర్షపాతం, జీవవైవిధ్యం పరిరక్షించబడతాయని వివరించారు.

విద్యార్థులు చిన్నప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, అడవులు, వన్యప్రాణులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. పులుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో విద్యార్థులే ముఖ్య పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యార్థుల్లో ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణపై బాధ్యతాయుతమైన భావన పెంపొందించేందుకు అటవీ శాఖ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని రేంజ్ ఆఫీసర్ వంశీ తెలిపారు. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణ...

### ఆగస్టు 07లోగా దరఖాస్తు చేసుకోవాలి: ఐటీడీఏ పీవో బి. రాహుల్...

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 29,** గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలోని వైటీసీ శిక్షణా కేంద్రంలో ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.

18 నుంచి 33 సంవత్సరాల మధ్య వయస్సు గల ఎస్టీ యువతీ, యువకులకు ఈ శిక్షణ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జావా, పైథాన్, స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ సాఫ్ట్ స్కిల్స్, బ్యూటీషియన్, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ టైలరింగ్ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

శిక్షణతో పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పించనున్నట్లు, శిక్షణ పూర్తయిన అనంతరం ఎన్ఎస్‌డీసీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్‌తో పాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని వెల్లడించారు.

ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 7లోపు తమ లగేజీతో నేరుగా వైటీసీ శిక్షణా కేంద్రానికి వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు




7993102529 నంబర్‌కు మెసేజ్ పంపడం ద్వారా లేదా ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు.

సీట్లు పరిమితంగా ఉన్నందున అర్హులైన గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ విజ్ఞప్తి చేశారు.

# బురదలో కదలని బస్సు, అందని విద్య




**జూలై 29 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వెళ్ళే రోడ్డు బురద మయం, బుధవారం ఉదయం అర్టీసీ (విద్యార్థినిల) బస్సు వర్షాల కారణంగా మట్టి రోడ్డు బురద గా కావడంతో ఆ బురదకు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడడంతో డ్రైవర్ చాక చక్యంతో నిలిపి వేశారు వివరాల్లోకి వెళితే, చేగుంట మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల కోసం మెదక్ డిపో కు చెందిన టీ ఎస్ 35జెడ్ 0012 అనే బస్సును,ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం మోడల్ స్కూల్ కు వెళ్ళే వివిధ గ్రామాల విద్యార్థులు కర్నాల్ పల్లి, మక్కరాజ్ పేట , చందాయిపేట్, కసన్ పల్లి, పోతన్ పల్లి, చెట్ల తిమ్మాయిపల్లి, మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులను బస్సులోఎక్కించుకొని స్కూల్ కి వెళుతుండగా (బేసిక్ డ్రైవర్) బస్సును రోడ్డు పక్కకు దించాడు. అక్కడ వర్షాల వల్ల బురద ఉండటంతో బస్సు అదుపు తప్పి గుంతలో దిగింది, చాకచక్యంగా డ్రైవర్ బస్సు ను అదుపులోకి తీసుకోవడంతో ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా అధికారులు,నాయకులు, వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని విద్యార్థులు కోరారు.

# ఏన్కూరులో ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవాలు

**అన్నదానంలో పాల్గొన్న వందలాది మంది భక్తులు**




**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 29 2026:** ఏన్కూరు మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో బుధవారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గురుపూజ, అర్చనలు, హారతి కార్యక్రమాలను వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ షిర్డీ సాయిబాబాను పుష్పాలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సాయిబాబా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

గురు పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, సేవా కార్యకర్తలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించారు. భక్తులకు తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు తదితర సౌకర్యాలను కూడా కల్పించారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, గురువు స్థానం భారతీయ సంస్కృతిలో అత్యున్నతమైనదని, గురు పౌర్ణమి రోజున గురువును స్మరించుకోవడం, ఆయన ఆశీస్సులు పొందడం ప్రతి ఒక్కరి జీవితంలో విశేష ప్రాధాన్యత కలిగి ఉంటుందని పేర్కొన్నారు. భక్తులందరూ ఎంతో భక్తి, శ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారని తెలిపారు.

భక్తులు సాయిబాబా నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించగా, భక్తి పారవశ్యంతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగాయి. మొత్తం కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.

# కారు - టూ వీలర్ ఢీ త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



**సీకే న్యూస్ ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. స్థానిక మల్లికార్జున మెడికల్ స్టోర్ ఎదురుగా వేగంగా వచ్చిన కారు, టూ వీలర్ ఢీకొన్నాయి.

అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో పాటు ప్రాణ, ఆస్తినష్టం జరగలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ రాజ్‌కుమార్ వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వాహనదారులను అదుపులోకి తీసుకుని, అతివేగంగా వాహనాలు నడిపితే ప్రాణాలకే ప్రమాదమని వారికి గట్టిగా హితవు పలికారు. వాహనదారులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అన్నారు

# విద్యుత్ ఘాతంతో మేక మృతి



**బాధిత రైతుకు పరిహారం అందించాలని గ్రామస్థుల విజ్ఞప్తి**

**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 29 2026:** మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలోని వడ్ర కాలనీలో బుధవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆంగోతు సోమకు చెందిన మేక విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది.

స్థానికుల వివరాల ప్రకారం.. మేత కోసం వెళ్లిన మేక ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోకి వెళ్లడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ లీకేజీ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేశారు.

ఈ ఘటనతో మేక యజమాని ఆంగోతు సోమకు ఆర్థిక నష్టం వాటిల్లింది. పశుపోషణపై ఆధారపడే కుటుంబాలకు ఇలాంటి ఘటనలు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి, ప్రమాదకర పరిస్థితులను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు. నిర్లక్ష్యం కారణంగా మూగజీవాలు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ప్రజలకు కూడా ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు.

ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పూర్తి వివరాలు సేకరించి, నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ పరికరాల వద్ద భద్రతా చర్యలు చేపడితే ఇలాంటి ఘటనలను నివారించవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

# బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- తహసీల్దార్ బి. బాలకిషన్**



**గంగారం,సి కే న్యూస్ :** బూత్ స్థాయిలో పార్టీలని మరింత బలోపేతం చేయడంతో పాటు ఓటరు జాబితా సవరణలను పారదర్శకంగా, సకాలంలో పూర్తి చేయాలని గంగారం తహసీల్దార్ బి బాలకిషన్ బీఎల్‌ఏలకు సూచించారు. గంగారం రెవెన్యూ కార్యాలయంలో బుధవారం గంగారం మండల, కేంద్రంలో ా×= బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్‌ఏలు) నిర్వహించిన సమీక్ష సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ...ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. కొత్తగా అర్హత పొందిన ఓటర్ల పేర్ల నమోదుతో పాటు ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ సూచించారు. పార్టీలకు బీఎల్‌ఏలు వెన్నెముకలుగా పనిచేస్తూ ప్రతి బూత్‌లో సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెవెన్యూ సిబ్బంది బీఎల్‌ఏలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్లపాలెం ముత్యాలమ్మ ఆలయానికి కొత్త శోభ

**దాతల సహకారంతో రేకుల షెడ్డు నిర్మాణం పూర్తి**



తొర్రూరు, సి కే న్యూస్ : తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి గ్రామ దాతలు ముందుకు వచ్చి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఆలయానికి వొచ్చే భక్తులు ఎండ, వర్షాలకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు కొత్త రేకుల షెడ్డు నిర్మాణాన్ని తమ సొంత నిధులతో పూర్తి చేయించి గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. ఈ నిర్మాణ పనులకు గ్రామానికి చెందిన ఎద్దు మల్లయ్య (టైగర్), గజ్జి నరసయ్య, గజ్జి యాకన్న (ఉబ్బుడు), ఎద్దు ఐలయ్య, ఎద్దు శ్రీను, గాజు చంద్రశేఖర్ ఆర్థిక సహకారం అందించారు. వారి సహకారంతో ఆలయ ప్రాంగణం మరింత విశాలంగా, భక్తులకు అనుకూలంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ గ్రామ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడేందుకు దాతలు చేస్తున్న సేవలు అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు దేవాలయాల అభివృద్ధిలోనూ ప్రజలు భాగస్వాములు కావడం సంతోషకరమని వారు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు దాతలను ఘనంగా అభినందించి, వారి సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి ఇలాంటి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది రాగిరి వెంకన్న, చిట్టిమల్ల సాయిలుతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొని ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వలిగొండ పిఎసిఎస్ పాలకవర్గం ప్రమాణస్వీకారం.

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుంభం.





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 29. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న పీఏసీఎస్ నూతన చైర్మన్ గరిసె రవి ఎన్నికైనారు ఆయనతోపాటు వైస్ చైర్మన్ గా జక్కజంగారెడ్డి ఈరోజు ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసినారు ఈ సందర్భంగా ఎన్నికైన డైరెక్టర్లు ఎమ్మెల్యే సమక్షంలో మార్కెట్ వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేసినారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు సర్పంచుల పోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి వెల్వర్తి సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ రమణ సారు ఉక్కుర్తి స్వామి పలుసం సతీష్ గౌడ్ మండల అధ్యక్షులు బత్తిని సహదేవు పట్టణ అధ్యక్షులు జానకి రాములు డైరెక్టర్లు కూర వెంకటేశం మహిపాల్ కలుకూరి చంద్రయ్య జాంగిర్ మోహన్ రెడ్డి పద్మ బత్తిని లింగమ్మ 11 మంది డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేసినారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి పాలకవర్గం ప్రమాణ స్వీకారం.

- ముఖ్య అతిథులుగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- గుట్ట చైర్మన్గా తుమ్మల శ్రీనివాస్ ఎన్నిక.
- 13 మంది ధర్మకర్తలు ప్రమాణస్వీకారం.





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 29. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న వెంకటాపురం గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తలు పాలకమండలి ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో వైభవంగా నిర్వహించినారు.

గుట్ట చైర్మన్గా తుమ్మల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రమాణ స్వీకారం చేసినారు. మీడియా ద్వారా చైర్మన్ మాట్లాడుతూ 13 మంది ధర్మకర్తల పాలకమండలి సమక్షంలో మత్స్యగిరి గుట్టను అన్ని విధాలుగా అభివృద్ధి ఎమ్మెల్యే ద్వారా నిధులు తెచ్చి అభివృద్ధి చేయిస్తానని ఎవరైనా దాతలు ఉంటే అభివృద్ధికి సహాయం చేయగలరని మీడియా ద్వారా గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త కూర వెంకటేశం మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు వేములకొండ పందిరి యాదయ్య కాడిగళ్ళ లింగయ్య పాల్గొని ధర్మకర్తను శాలువాతో సన్మానం చేసినారు. తుమ్మల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.

**జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశంలో అధికారులకు ఆదేశాలు.**




సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 29, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న బ్లాక్ స్పాట్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రహదారులపై పశువుల సంచారం అధికంగా ఉండటం వల్ల, ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు . రహదారులపై పశువులను నిర్లక్ష్యంగా వదిలే యజమానులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అతివేగంగా వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు అప్పగించడం, సీటు బెల్టులు ధరించకపోవడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు వినియోగించకపోవడం వంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, కట్టుదిట్టమైన అమలు చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 42 బ్లాక్ స్పాట్లలో భద్రతా చర్యలకు సంబంధించిన పనులను వచ్చే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. బ్లాక్ స్పాట్ల వద్ద హెచ్చరికలు, సూచిక బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా రహదారుల వెంట ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేయాలని, రహదారుల ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి వాహనదారులకు స్పష్టమైన దృశ్యమానత కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు.

ప్రమాదాలు సంభవించినప్పుడు క్షతగాత్రులకు 'గోల్డెన్ అవర్'లో సకాలంలో వైద్య సేవలు అందేలా బ్లాక్ స్పాట్లకు సమీపంలోని ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

జిల్లాలో జనవరి నుండి ఇప్పటివరకు 289 రోడ్డు ప్రమాద కేసులు నమోదయ్యాయని అధికారులు వివరించారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి అనూష సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగలను ఛేదించిన కేశంపేట్ పోలీసులు




- ముసలి మహిళలే టార్గెట్‌గా గొలుసు దొంగతనాలు
- రెండు బంగారు గొలుసులు,ఒక మోటార్‌సైకిల్ స్వాధీనం

షాద్నగర్ నియోజకవర్గం సి.కె న్యూస్ ప్రతినిధి జులై 29 :రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో షాద్ నగర్ డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి కేసు వివరాలను వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధితో పాటు మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో వరుసగా జరిగిన గొలుసు దొంగతనాలు, మోటార్‌సైకిల్ చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను కేశంపేట్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.పోలీసులు నిందితుల నుంచి రెండు బంగారు మంగళసూత్రాలు,ఒక మోటార్‌సైకిల్ (టూ06ఖీజ2338),మొబైల్ ఫోన్లు,రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన నిందితులు,సుఖ్‌దేవ్ సింగ్ (38), పంజాబ్,షంషేర్ సింగ్ (36), పంజాబ్,మనుప్రీత్ సింగ్ (24), పంజాబ్,

**మహిళలే లక్ష్యంగా దొంగతనాలు**

కేశంపేట్ మండలంలోని సంతాపూర్, మక్తమాదారం ప్రాంతాల్లో కూలి పనులకు కాలినడకన వెళ్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని నిందితులు మోటార్‌సైకిల్‌పై వచ్చి దారి అడిగినట్లు నటిస్తూ మెడలోని బంగారు గొలుసులు లాక్కెళ్లినట్లు పోలీసులు తెలిపారు.మరో ఘటనలో మహిళలను తోసివేసి మూడు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించినట్లు వెల్లడించారు.

**హార్వెస్టర్ ఆపరేటర్ల ముసుగులో నేరాలు**

నిందితులు పంటల సీజన్‌లో హార్వెస్టర్ మిషన్ ఆపరేటర్లుగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో సంచరించేవారని, స్థానిక రహదారులు, తప్పించుకునే మార్గాలపై అవగాహన పెంచుకుని అదే అవకాశాన్ని ఉపయోగించుకుని గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందని సీపీ తెలిపారు.

**మహబూబ్నగర్,కొత్తకోట, కేశంపేట్, కడ్తాల్‌లో వరుస నేరాలు**

మహబూబ్‌నగర్ జిల్లా కొత్తకోటలో మోటార్‌సైకిల్ దొంగిలించి,అదే వాహనంతో గొలుసు దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం నాందేడ్‌లో కలుసుకున్న ముగ్గురు నిందితులు కలిసి తెలంగాణలో మరిన్ని నేరాలకు కుట్ర పన్నారు. సికింద్రాబాద్‌కు రైలులో వచ్చి, అక్కడి నుంచి మోటార్‌సైకిల్ చోరీ చేసి కేశంపేట్, కడ్తాల్ ప్రాంతాల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడ్డారు. మరో నేరానికి సిద్ధమవుతున్న సమయంలో షాద్‌నగర్ సమీపంలోని కేశంపేట్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు..ఈ కేసులను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి పర్యవేక్షణలో, షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేందర్, ఏసీపీ లక్ష్మీనారాయణ మార్గదర్శకత్వంలో, నిజామాబాద్ పోలీసుల సహకారంతో కేశంపేట్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు.

**షాద్‌నగర్ పోలీసుల మరో విజయం**

ఇటీవల షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హెచ్‌బీ బై నైట్ కేసును కూడా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో 18 తులాల బంగారం, 7 తులాల వెండి,30 వేల నగదు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అలాగే పలు బైక్ చోరీ కేసులను కూడా ఛేదించి మూడు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ప్రజలు ఆస్తి సంబంధిత నేరాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా పోలీసులకు సహకరించాలని సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిసిపి శిరీష రాఘవేందర్, షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, కేశంపేట్ సిఐ నరహరి, ఎస్సై రాజ్ కుమార్, క్రైమ్ టీం మరియు కేశంపేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# దేవస్థానం ధర్మకర్తగా బొడిగ వెంకటేశం ఎన్నిక.






సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 29. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తగా ఎన్నికైన సందర్భంగా బొడిగ వెంకటేషంను శాలువాతో సన్మానం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడిగె నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సిద్ధాపూర్ డంపు యార్డుతో దళితుల జీవితాలు అస్తవ్యస్తం

- షాద్ నగర్ బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య,
- సిద్ధాపూర్ సమస్యపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు వినతి,
- ఢిల్లీలో వడ్డేపల్లి రామ్‌చందర్‌ను కలిసిన బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య,




,షాద్ నగర్ నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి,జులై 29: కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు వల్ల ప్రభావితమయ్యే ఎస్సీ కుటుంబాలు అసైన్డ్ భూములు కోల్పోయిన రైతులు చిన్న సన్నకారు రైతుల హక్కులు ఆరోగ్యం తాగునీరు జీవనోపాధిని రక్షించాలని కోరుతూ బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య ఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామ్‌చందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిద్ధాపూర్ పరిసర గ్రామాల్లోని పలువురు ఎస్సీ కుటుంబాలకు గతంలో ప్రభుత్వం అసైన్డ్ భూములు కేటాయించిన విషయాన్ని కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఇతర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి భూములను స్వాధీనం చేసుకున్నప్పటికీ ప్రస్తుతం అదే ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రావడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని వివరించారు పర్యావరణ కాలుష్యంతో జీవనోపాధికి ముప్పు

మిగిలిన ఎస్సీ చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం పశు పోషణ కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నారని ప్రతిపాదిత ప్రాజెక్టు కారణంగా భూగర్భ జలాలు నేల గాలి కలుషితమయ్యే ప్రమాదం ఉందని వారు కమిషన్‌కు వివరించినట్లు తెలిపారు దీనివల్ల ప్రజల ఆరోగ్యంతో పాటు వ్యవసాయం పశుపోషణ జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**ప్రజాభిప్రాయ సేకరణ, పర్యావరణ పరిశీలన చేయాలి**

స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా పూర్తి స్థాయి పర్యావరణ పరిశీలన ప్రజా విచారణ నిర్వహించకుండా ప్రాజెక్టు ప్రక్రియను ముందుకు తీసుకెళు_న్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత ప్రాజెక్టును తక్షణమే నిలిపివేసి పర్యావరణపరంగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలించాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను కోరినట్లు వెల్లడించారు న్యాయం జరుగుతుందనే ఆశాభావం సిద్ధాపూర్ సమస్యను జాతీయ ఎస్సీ కమిషన్ గంభీరంగా పరిగణించి ప్రభావిత ఎస్సీ కుటుంబాలు రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటుందనే ఆశాభావాన్ని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,ఆందే బాబయ్య వ్యక్తం చేశారు.

# నూతనంగా మండల కేంద్రంలో వి మాట్రిక్స్ ఎలక్ట్రిక్ స్కూటీ షోరూం ప్రారంభం.

- ముఖ్య అతిథులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఎలక్ట్రిక్ స్కూటర్ ది మ్యాట్రిక్స్ షోరూం ప్రారంభం ఎమ్మెల్యే చేతుల ద్వారా నిర్వహించడం జరిగింది ఈఎంఐ సౌకర్యం ఫైనాన్స్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయిస్తామని పది రకాల వెహికల్స్ మోడల్ కలర్ లభించునని మండల కేంద్రంలో మండల పరిధిలో ఉన్న వినియోగదారులు సంప్రదించగలరని స్కూటర్ ధర 55,000 నుండి 85000 వరకు అందుబాటులో ఉండు నాని సంప్రదించగలరని మీడియా ద్వారా మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ఫాదర్ మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

- కేశంపేట పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు
- 7 తులాల బంగారం, బైక్, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 29:** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో వరుస చైన్ స్నాచింగ్‌లు మరియు ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను కేశంపేట పోలీసులు పట్టుకున్నారు.

షాద్‌నగర్ డీసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేంద్ర, ఏసీపీ ఎస్.లక్ష్మీనారాయణ, కేశంపేట సీఐ బినరహరి సమక్షంలో వివరాలను వెల్లడించారు.

నిందితులు పంజాబ్ రాష్ట్రానికి చెందిన సుఖ్‌దేవ్ సింగ్ (38), షమ్షేర్ సింగ్ (36), మన్‌ప్రీత్ సింగ్ (24). వీరు హార్వెస్టర్ డ్రైవర్లు మరియు కూలీలుగా పనిచేస్తూ తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలు, రహదారులపై అవగాహన పెంచుకుని నేరాలకు పాల్పడ్డారు.

**ఛేదించిన కేసులు:**

1. 25.07.2025: కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ నివాసి శ్రీమతి సోమరాజు బాలమ్మ (62 సంవత్సరాలు)మెడలోని 4 తులాల బంగారు పుస్తెలతాడు అపహరణ
2. 25.07.2025: కడ్తాల్ పరిధిలో మహిళను బెదిరించి 3 తులాల పుస్తెలతాడు అపహరణ
3. జూన్ 2025: కొత్తకోటలో ద్విచక్ర వాహనం చోరీ చేసి అదే వాహనంతో చైన్ స్నాచింగ్
4. 24.07.2025: మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ వద్ద హోండా సీడీ-100 బైక్ చోరీ

స్వాధీనం చేసుకున్నవి: సుమారు 7 తులాల బంగారు గొలుసులు, 3 మొబైల్ ఫోన్లు, 1 ద్విచక్ర వాహనం, 2 కత్తులు

జూలై 23న నాందేడ్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చిన నిందితులు, మరో నేరానికి సిద్ధమవుతుండగా 29.07.2025న కేశంపేట ఎక్స్ రోడ్డు వద్ద అరెస్ట్ చేశారు. విచారణలో కేశంపేట, కడ్తాల్, మహబూబ్‌నగర్ టౌన్, కొత్తకోట్రూరా పరిధుల్లోని పలు కేసుల్లో తమ ప్రమేయాన్ని అంగీకరించారు.

ఈ కేసు ఛేదనలో కమిషనర్ డా. తరుణ్ జోషి పర్యవేక్షణలో ఏసీపీలు, సీఐ, ఎస్ఐ మరియు కేశంపేట పోలీస్ సిబ్బంది, జోనల్ క్రైమ్ టీమ్ కృషి చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

# గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః

గురు పూర్ణిమ సందర్భంగా న్యూ పవర్ కుంగ్ అకాడమీ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 29:** షాద్నగర్ పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ అహ్మద్ ఖాన్ తన గురువుగారైన బాలరాజ్ మాస్టర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు తమ కోచ్ అహ్మద్ మాస్టర్, బాలరాజ్ మాస్టర్ ను ఘనంగా సన్మానించి వారి యొక్క గురుభక్తిని చాటుకున్నారు. గురువు ఎల్లప్పుడూ తన శిష్యులను ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించే వ్యక్తి గురువుగారని వారి యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా షాద్‌నగర్ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**గురువు చూపిన మార్గంలో నడవడమే నిజమైన గురుదక్షిణ: తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**

**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 29:** గురు పౌర్ణమి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేదవ్యాస మహర్షి మరియు గురుపరంపరను స్మరించుకున్నారు. గురు పౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేసే అత్యంత పవిత్రమైన పర్వదినమని అన్నారు.

గురువు చూపిన మార్గంలో నడవడం, సమాజానికి సేవ చేయడమే నిజమైన గురుదక్షిణ అని ఆమె పేర్కొన్నారు. జ్ఞానాన్ని అందించి సమాజ నిర్మాణానికి దోహదపడే గురువుల సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ గురువులను గౌరవిస్తూ, వారు చూపిన సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

సద్గురు సాయిబాబా బోధించిన శ్రద్ధాసబూరి సూత్రాలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకాలని ఆమె అన్నారు. ప్రేమ, సేవ, త్యాగం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబాను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూజల ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# వలిగొండ పిఏసిఎస్ పాలకవర్గం ప్రమాణస్వీకారం.

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుంభం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 29.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న పీఏసీఎస్ నూతన చైర్మన్ గరిసె రవి ఎన్నికైనారు ఆయనతోపాటు వైస్ చైర్మన్ గా జక్కజంగారెడ్డి ఈరోజు ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసినారు ఈ సందర్భంగా ఎన్నికైన డైరెక్టర్లు ఎమ్మెల్యే సమక్షంలో మార్కెట్ వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేసినారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు సర్పంచుల పోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి వెల్వర్తి సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ రమణ రెడ్డి ఉక్కుర్తి స్వామి పలుసం సతీష్ గౌడ్ మండల అధ్యక్షులు బత్తిని సహదేవు పట్టణఎ అధ్యక్షులు జానకి రాములు డైరెక్టర్లు మహిపాల్ కలుకూరి చంద్రయ్య జాంగిర్ మోహన్ రెడ్డి పద్మ బత్తిని లింగమ్మ 12 మంది డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేసినారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ూX= ప్రక్రియలో 72.47% శాతం డిజిటలైజేషన్ పూర్తి



- 33 పోలింగ్ స్టేషన్లలో 100%ూX=
- ఆబ్సెంట్, షిఫ్టింగ్,డెత్ ప్రక్రియలో 85.46% పురోగతి
- ఆగస్టు 3 వరకు ఫారాల స్వీకరణ
- ఓటరు జాబితా ప్రక్షాళనకు ప్రజల సహకారం అవసరం
- ప్రతి ఓటు హక్కును కాపాడుకుందాం
- ఆగస్టు 3లోగా మిగిలిన దరఖాస్తులను ఓటర్లు దీూాలకు అందజేయాలి
- తాండూరు నియోజకవర్గ సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు

**సికే న్యూస్ ప్రతినిధి పెద్దేముల్,జూలై 29:** తాండూరు నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, ఇప్పటివరకు 72.47% శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తాండూరు నియోజకవర్గ ూ×= కన్వీనర్ కరణం పురుషోత్తం రావు తెలిపారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... తాండూరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,15,559 మంది ఓటర్లలో ఇప్పటికే 1,82,804 మంది ఓటర్ల ఫారాలు డిజిటలైజ్ చేయగా, 36,676 ఫారాలు ఇంకా మిగిలి ఉన్నాయని వివరించారు. అలాగే ఋఖీఋ డిజిటలైజేషన్ కూడా 72.47% శాతం పూర్తయిందన్నారు.ఆబ్సెంట్,షిఫ్టింగ్,డెత్ కేటగిరీలో గుర్తించిన ఓటర్లలో 85.46% శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.తాండూరు నియోజకవర్గం మండలాల వారీగా యాలాల మండలంలో మొత్తం 12 పోలింగ్ స్టేషన్లలో 92.69% డిజిటలైజేష్ పూర్తి కాగా 3,022 ఫారాలు మిగిలాయని,తాండూరు మండలంలో 4 పోలింగ్ స్టేషన్లలో 87.68% శాతం డిజిటలైజేష్ పూర్తి కాగా 5,786 ఫారాలు మిగిలాయని, పెద్దేముల్ 5 పోలింగ్ స్టేషన్లలో 92.77% శాతం డిజిటలైజేష్ పూర్తి కాగా 3,059 ఫారాలు మిగిలాయని,బషీరాబాద్ 12 పోలింగ్ స్టేషన్లలో 96.75% శాతం డిజిటలైజేష్ పూర్తి కాగా 1,343 ఫారాలు మిగిలాయని, తాండూరు పట్టణంలో 68.94% శాతం పూర్తి కాగా 22,968 ఫారాలు మిగిలాయని తెలిపారు. ప్రస్తుతం యాలాల పెద్దేముల్, బషీరాబాద్ మండలాల్లో పురోగతి సంతృప్తికరంగా ఉండగా, తాండూరు పట్టణంలో ఇంకా పురోగతి పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

ఇప్పటికే నియోజకవర్గంలోని 33 పోలింగ్ స్టేషన్లలో ూ×= ప్రక్రియ 100% శాతం పూర్తయిందని పేర్కొన్నారు. ఇంకా మిగిలిన దరఖాస్తులను ఆగస్టు 3వ తేదీలోగా సంబంధిత దీూాలకు అందజేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ప్రతి అర్హుడైన ఓటరు ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని, ూ×= ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఫారాలు సమర్పించడం ద్వారా ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందుతుందని తెలిపారు.



**సికే న్యూస్ ప్రతినిధి** మదీనగూడ ఆర్కే నగర్ కాలనీలో వరద ముంపు రావడంతో అర్ధరాత్రి వరకు ఉండి సహాయక చర్యలు పర్యవేక్షించిన ్రూజ జనూ×=హీూచీ, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గారు, కాంగ్రెస్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్

మదీనగూడలోని ఆర్కే నగర్ కాలనీలో నిన్న కురిసిన భారీ వర్షానికి వరద నీరు భారీగా వచ్చి చేరింది. దీంతో స్థానిక అపార్ట్‌మెంట్ల సెల్లార్లలోకి నీరు చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న లిపీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.

వారు అక్కడికక్కడే అధికారులతో సమీక్ష నిర్వహించి, మోటార్ల సహాయంతో సెల్లార్లలోని నీటిని బయటకు పంపించేలా చర్యలు తీసుకున్నారు. సుమారు అర్ధరాత్రి వరకు ఎమ్మెల్యే గాంధీ, గారు గౌతమ్ గౌడ్ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ బాధితులకు అండగా నిలిచారు.

తమను సకాలంలో ఆదుకున్నందుకు కాలనీ మరియు బస్తీ నివాసులు ఎమ్మెల్యే గాంధీ గారికి, గౌతమ్ గౌడ్ మరియు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెంకటాపురం నూతన గ్రామపంచాయతీ ప్రారంభం.

ప్రారంభించిన వారు స్థానిక ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న వెంకటాపురం గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు.

గ్రామ సర్పంచి కర్ణ కంటి కళమ్మ యాదయ్య సమక్షంలో. 20 లక్షల నిధులతో పూర్తి అయిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు నెంబర్లు ఉప సర్పంచ్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ సెక్రెటరీ గ్రామ పెద్దలు మండల నాయకులు గ్రామ యువకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బోయిని అనుషా మహేష్ యాదవ్



**హైదరాబాద్, జూలై 29:** గురుపౌర్ణమి సందర్భంగా జనప్రియ అపార్ట్‌మెంట్ ఫేజ్-1లో నిర్వహించిన ప్రత్యేక గురుపూజా కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమంలో హఫీజ్‌పేట్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీమతి బోయిని అనుషా మహేష్ యాదవ్ గారు పాల్గొన్నారు.

అనంతరం మియాపూర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు.

కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు ప్రవీణ్ గారు, పారునంది నాగులు గారు , హరి గారు, సుధీర్ గారు, శ్రీనివాస్ యాదవ్ గారు, రామారావు గారు, మృదుల గారు, నాయకులు శ్రీధర్ రావు గారు, రవి గౌడ్ గారు, జగన్ గారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురుపౌర్ణమి ఆధ్యాత్మిక విలువలను, గురువుల గొప్పతనాన్ని గుర్తు చేసుకుంటూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బోయిని అనుషా మహేష్ యాదవ్ గారు పిలుపునిచ్చారు.

"అన్నదానం మహాదానం, గురుభక్తి మహోన్నతమైన సంస్కృతి" అనే సందేశంతో కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా జరిగింది.

# రైతు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే

**గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ పేస్ 1 నుంచి సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే ..**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

ర్యాలంపాడు రిజర్వాయర్ ను ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే ...

ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోనీ గుడ్డెందొడ్డి గ్రామ సమీపంలో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పేస్-1 పంపూహౌస్ మరియు ర్యాలంపాడు రిజర్వాయర్ నీటిని విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంప్ హౌస్ ను స్విచ్ ఆన్ చేసి సాగు నీటిని విడుదల చేశారు .

అనంతరం గంగమ్మ కు పూజ చేసి నీటిని ప్రారంభించారు జరిగినది.

రిజర్వాయర్ నీటిని విడుదల చేసి కాలువల ద్వారా చెరువులు, కుంటలకు నీరు నింపి రైతులకు వ్యవసాయానికి ఉపయోగించడానికి సాగునీటిని విడుదల చేయడం జరిగినది .

ఎమ్మెల్యే మాట్లాడుతూ....

ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు...

నీళ్లు విడుదల చేయడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి వాకిటి శ్రీహరి కి గద్వాల నియోజకవర్గ ప్రజలు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు....

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడం,ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో సాగునీటి లభ్యత పరిమితంగా ఉండే అవకాశం ఉందన్నారు.అందువల్ల అధిక నీటి అవసరమున్న వరి సాగును వీలైనంత మేర తగ్గించి,తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.వరికి బదులుగా కంది,పెసర,మినుము, శనగ,జొన్న,సజ్జ,మొక్కజొన్న, వేరుశెనగ,నువ్వులు,వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ పంటల సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, గిట్టుబాటు ధరలు లభించి రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రైతులు పండ్ల తోటలు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇస్తే అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.ప్రభుత్వం ఉద్యాన పంటలకు అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకుని సాగు విస్తీర్ణాన్ని పెంచి లాభదాయక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని రైతులకు సూచించారు.

శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలను పాటించడం వల్ల పంట నష్టాలను తగ్గించుకోవచ్చు అని, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి అని అన్నారు. అన్ని శాఖల అధికారులతో ఎల్ నినో ప్రభావం, తగు జాగ్రత్తల గురించి ఆదేశించారు.

నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

చెరువులు, కుంటలు, కాలువలను సంరక్షించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలి అని అన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే సలహాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని పంటలు పండించాలి అని అన్నారు.

పశువులకు తాగునీరు, మేత కొరత రాకుండా మేత విత్తనాలను రైతులకు అందించే ఏర్పాట్లు చేయాలి అని అన్నారు. గ్రామస్థాయిలో నీటి నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, ప్రతి గ్రామంలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడిన వాళ్ళం అవుతామని ప్రతి ఒక్కరి చేత మొక్కలు నాటించాలి అని అన్నారు.

రైతులు కూడా వ్యవసాయ అధికారులకు సహకరించాలి అప్పుడే నీట్లు ఇబ్బంది లేకుండా ఉంటుందని పేర్కొన్నారు.

రైతులు సమన్వయంతో నీటిని వినియోగించుకోవాలి వృధా చేయకూడదని అన్నారు .

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గట్టు ఇప్పలపల్లి శంకర్ కుటుంబానికి అండగా నిలిచిన...రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ డాక్టర్ చారకొండ వెంకటేష్



కల్వకుర్తి జూలై 29 (సీకే న్యూస్):-తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ డాక్టర్ చారకొండ వెంకటేష్ ని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శంకర్ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో మీడ్జీల్‌లో కుప్పకూలి అకాల మరణానంతరం వారి కుటుంబ సభ్యులు హైదరాబాదులో బుధవారం రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ డాక్టర్ చారకొండ వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.కుటుంబ బాధ్యతలు వహిస్తున్న శంకర్ మరణం పట్ల కుటుంబ సభ్యులు అత్యంత ఆవేదన చెందుతున్నారు. శంకర్ సోదరి ఎదుల స్వప్నకు ప్రభుత్వం తరఫున ఉద్యోగం కల్పించాలని హామీ ప్రకారం బుధవారం విద్యా కమిషన్ నెంబర్ చారగొండ వెంకటేష్ ని కలిసినట్టు శంకర్ కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్టు తిరుపతి ముదిరాజ్,ఎదుల ఆనంద్,ఎదుల మహేష్,ఎదుల స్వప్న తదితరులున్నారు.

## అక్షరజ్ఞానం నేర్పిన గురువుకు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు నివాళి

- గురు పౌర్ణమి సందర్భంగా గురువు దండు జనార్దన్‌కు ఘన నివాళి



సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 29:రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు గురు పౌర్ణమి సందర్భంగా తన గురువు దండు జనార్ధన్ గారికి ఘనంగా నివాళులర్పించారు.

తన విద్యా జీవితంలో అక్షరజ్ఞానం నేర్పి, సమాజంలో తనకు గుర్తింపు వచ్చేలా స్ఫూర్తిదాయకంగా నిలిచిన గురువు దండు జనార్ధన్ సార్‌ను తన నివాసంలో స్మరించుకుని పూలమాల వేసి నివాళి అర్పించారు. గురువు చూపిన బాటలోనే నేడు నేను ఈ స్థాయికి చేరుకున్నాను. గురువు ఆశీర్వాదమే నా రాజకీయ, సామాజిక జీవితానికి పునాది అని బక్కని నరసింహులు గారు ఈ సందర్భంగా తెలిపారు.

కొండన్నగూడ గ్రామానికి చెందిన మల్లేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు తమ రాజకీయ గురువు అయిన బక్కని నరసింహులు గారిని పూలమాలలు, శాలువాలతో సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో దండు శరత్ చంద్రబాబు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అన్మారి వెంకటయ్య, టీడీపీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, ఒగ్గు కిషోర్, డాక్టర్ వెంకటరమణ, పత్రికా విలేఖరి బాల రాజేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ..



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల పరిధిలో ఆర్ ఒ ఆర్ సెంటర్ ర్యాలంపాడు గ్రామంలో నూతన సిమెంట్ షాప్ ను లిఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.

ఎమ్మెల్యేకి షాప్ యజమాని మాజీ సర్పంచ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి గడ్డం కృష్ణారెడ్డి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆత్మహత్యకు చేసుకుని విద్యార్థి తరుణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల నిన్న సాయంత్రం కాలం గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తరుణ్ గద్వాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థి ద్వితీయ సంవత్సరం చదువుకుంటున్నారు. లెక్చరర్ తిట్టినందుకు మన స్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఉరి వేసుకొని మృతి చెందారు. సూసైడ్ నోట్ రాసి పెట్టాడు. ఈ విషయం తెలుసుకున్న లిఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లి ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతి చెందిన తరుణ్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్,జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ముప్పు ఉంది.. సాగు తీరు మారాలి!



- తక్కువ నీటి పంటలే వేయాలని రైతులకు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి
- దశలవారీగా అర్హులందరికీ పక్కా ఇళ్లు.. ఇప్పటికే నియోజకవర్గానికి 3,500 మంజూరు చేశామని వెల్లడి
- తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

సికె న్యూస్ ప్రతినిధి తిరుమలాయపాలెం : వాతావరణంలో వస్తున్న మార్పులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తమ సాగు విధానాన్ని మార్చుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలు, పంటల వైవిధ్యీకరణ వైపు దృష్టి సారించాలని కోరారు. బుధవారం తిరుమలాయపాలెం మండలంలో కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించి, పలు సంక్షేమ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పాపాయిగూడెంలో రూ. 2.40 కోట్ల అంచనా వ్యయంతో ఖమ్మం-వరంగల్ ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి తెట్టెలపాడు మీదుగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జూపెడ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మేడిదపల్లిలో ఆర్టీసీ బస్ షెల్టర్‌ను, గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను మంత్రి ప్రారంభించారు.

**పేదల చిరకాల స్వప్నం సాకారం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద కుటుంబానికి భరోసా, భద్రత కల్పిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు దిగ్విజయంగా సాగుతున్నాయన్నారు. పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేసేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని.. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికీ దశలవారీగా ఇల్లు మంజూరు చేస్తామని ధీమా వ్యక్తంచేశారు.

**రైతన్నలకు పూర్తి భరోసా**

ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెబుతూ.. ఇప్పటికే రూ. 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని మంత్రి తెలిపారు. 'రైతు భరోసా' కింద తొలి విడతగా రూ. 6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో 'టింగ్.. టింగ్' మనే మెసేజ్‌ల ద్వారా నిధులు జమ చేసినట్లు గుర్తుచేశారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాకు రూ. 500 చొప్పున ప్రోత్సాహకం అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ యుగంధర్‌రావు, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ కు వెళ్ళే బురద రోడ్డు, కదలని బస్సు,




జూలై 29 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వెళ్ళే రోడ్డు బురద మయం, బుధవారం ఉదయం అర్టీసీ (విద్యార్థినిల) బస్సు వర్షాల కారణంగా మట్టి రోడ్డు బురద గా కావడంతో ఆ బురదకు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడడంతో డ్రైవర్ చాక చక్యంతో నిలిపి వేశారు వివరాల్లోకి వెళితే, చేగుంట మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల కోసం మెదక్ డిపో కు చెందిన టీ ఎస్ 35జెడ్ 0012 అనే బస్సును,ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం మోడల్ స్కూల్ కు వెళ్ళే వివిధ గ్రామాల విద్యార్థులు కర్నాల్ పల్లి, మక్కరాజ్ పేట , చందాయిపేట్, కసన్ పల్లి, పోతన్ పల్లి, చెట్ల తిమ్మాయిపల్లి, మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులను బస్సులోఎక్కించుకొని స్కూల్ కి వెళుతుండగా (బేసిక్ డ్రైవర్) బస్సును రోడ్డు పక్కకు దించాడు. అక్కడ వర్షాల వల్ల బురద ఉండటంతో బస్సు అదుపు తప్పి గుంతలో దిగింది, చాకచక్కంగా డ్రైవర్ బస్సు ను అదుపులోకి తీసుకోవడంతో ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా అధికారులు,నాయకులు, వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని విద్యార్థులు కోరారు.

## షాద్నగర్ పరిగి రోడ్డులోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వ్యాస పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహణ



సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 29:షాద్ నగర్ ప్రసిద్ధ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వ్యాస పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

ఉదయం నుండే వేదవ్యాస మహర్షికి విశేషార్చనలు చేశారు. అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు పూజా సామగ్రి, ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదం స్వీకరించారు.


సాయంకాలం ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. పారాయణం అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి పల్లకి సేవను భక్తిభావంతో నిర్వహించారు. "ఓం నమో నారాయణాయ" నామస్మరణలతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి.ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీ కానుకుర్తి రాఘవేంద్రచార్యులుగారు మాట్లాడుతూ, "వ్యాస పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుండి జరిగిన అన్ని కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. భక్తుల సహకారంతో అన్నదానం, పల్లకి సేవ ఘనంగా జరిగాయి" అని తెలిపారు.రాబోయే రోజుల్లో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ భక్తులు అదే విధంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



# ప్రేమలో పడిన 'సంపూర్ణ'!

విక్టరీ వెంకటేష్ హీరోగా శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా దర్శకుడు త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కిస్తున్న చిత్రమే 'ఆదర్శ కుటుంబం'. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కాంపైన్‌లో భాగంగా ఆన్‌లైన్‌లో ఒక్కొక్కటిగా ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ ఇస్తున్నారు మేకర్స్. మొదట వెంకటేష్.. తర్వాత శ్రీనిధి శెట్టి ప్రోమోలని విడుదల చేసి మంచి రెస్పాన్స్ అందుకున్న చిత్ర బృందం తాజాగా 'ఆదర్శ కుటుంబం'లోని వెంకీ మామ కూతురుని పరిచయం చేశారు. యువనటి యువిన పార్థవిని వెంకీ మామ కూతురు సంపూర్ణ అంటూ పరిచయం చేసిన ప్రోమో ఫన్‌గా కనిపిస్తుంది. తండ్రి దగ్గరకి వచ్చి ప్రేమలో పడ్డానని చెప్తే.. ఈసారి ఎవరు కార్ మెకానిక్‌తోనా అంటూ వెంకీ మామ ఫ్రెండ్లీ ఫాదర్ రోల్‌లో ఇంప్రెస్ చేసేలా కనిపిస్తున్నారు. ఇలా మొత్తానికి ఆదర్శ కుటుంబం నుంచి ఒకో రోల్ మంచి ఫన్‌ని జెనరేట్ చేస్తూ వస్తున్నాయి. ఇక నెక్స్ట్ వచ్చే రోల్ ఎలా ఉంటుందో చూడాలి. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా హారికా హాసిని నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 2న సినిమా విడుదల కానుంది.

# రాకా.. సీక్వెల్స్ ప్లానింగా?



అల్లు అర్జున్.. అట్లీ కాంబోలో రెడీ అవుతున్న పాన్ వరల్డ్ ప్రాజెక్టు 'రాకా'. షూట్ మొదలునుంచే ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా? అని ఫ్యాన్స్ ఎదురు చూసేంత హైప్ వచ్చింది. షూట్ కొనసాగుతున్న నేపథ్యంలో.. రాకా క్రేజీ అప్‌డేట్స్ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి. తాజాగా.. రాకాని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా సీక్వెల్ చేయాలని డిసైడ్ అయ్యారట. అలాగే రెండు పార్టులకు 1000 కోట్ల బడ్జెట్ ఫిక్స్ చేసుకున్నారన్న కథనాలు వినిపిస్తున్నాయి. ఇక రెండు భాగాల్లో ఇద్దరు హీరోయిన్లు ప్రధానంగా కనిపిస్తారట. దీపికా పదుకోనె ఓ సినిమాలో అల్లు అర్జున్ సరసన నటిస్తే.. మరో పార్ట్‌లో మృణాల్ ఠాకూర్ కనిపించనుందని సమాచారం. దర్శకుడు అట్లీ ఒక పార్ట్‌ని పూర్తిగా హిస్టారికల్ నేపథ్యంలో ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తే.. మరో పార్ట్ పూర్తి భిన్నంగా ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో డిజైన్ చేస్తున్నాడని అంటున్నారు. అంటే హిస్టారికల్ పార్టులో దీపికా.. ఫ్యూచరిస్టిక్ పార్టులో మృణాల్ కనిపించనుందన్న మాట. అంతేకాదు, బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక పార్టులో క్యామియో చేసే ఛాన్స్ ఉందట. ఆల్రెడీ అట్లీతో షారుఖ్ చేసిన 'జవాన్' భారీ హిట్టయ్యింది. సో షారుఖ్ సైతం క్యామియోలో కనిపించే ఛాన్స్ లేకపోలేదు. అంతేకాదు, రెండు పార్టులు ఒకేసారి షూట్ పూర్తి చేయడానికి ప్లాన్ చేశారట. అందుకే ఎప్పుడో షూట్ మొదలు పెట్టినప్పటికీ.. పార్ట్ 1కి బ్రేక్ ఇచ్చి పార్ట్ 2 షూట్ తర్వాత చేయాలని అనుకోకుండా రెండు భాగాల షూటింగ్ ఒకేసారి చేసేసి తక్కువ గ్యాప్‌లో రెండు భాగాలని విడుదల చేసే ప్రయోగానికి రెడీ అవుతున్నట్టు టాక్. సో రాకా ఫ్యాన్స్‌కి ఇది సూపర్బ్ న్యూసే.

# సంపత్ వర్క్‌కి శర్వా ఫిదా




'నారీ నారీ నడుమ మురారి', 'బైకర్' చిత్రాలతో మంచి ఫామ్‌లోకి వచ్చిన శర్వానంద్, ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 'భోగి' అనే హై-వోల్టేజ్ మాస్ ఎంటర్‌టైనర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా రఫ్ కట్‌ను శర్వానంద్ వీక్షించాడట. ఫైనల్ అవుట్‌పుట్ చూసిన ఆయన సంతోషం వ్యక్తం చేశాడట. అంతేగాక, సంపత్ నంది టేకింగ్, వర్క్‌పట్ల శర్వా ఫుల్ హ్యాపీగా ఉన్నాడట. సంపత్ వర్కింగ్ స్టైల్‌కి ఇంప్రెస్ అయిన శర్వా, 'భోగి' విడుదలైన తర్వాత ఆయనతో మరొక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడట. తాము కమిట్ అయిన ప్రాజెక్టులు పూర్తయ్యాక ఈ కాంబినేషన్ మళ్లీ పట్టాలెక్కనుంది. కె.కె. రాధామోహన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి హీరోయిన్లు. ఈ చిత్రాన్ని మొదట ఆగస్టు 28న విడుదల చేయాలని భావించినప్పటికీ, షూటింగ్ బ్యాలెన్స్ ఉండటంతో విడుదల తేదీని వాయిదా వేశారు. టాకీ పార్ట్, మిగిలిన చిత్రీకరణ పూర్తైన తర్వాత కొత్త రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.



# యూఎస్‌లోనూ అదే ఊపు..

హీరో కిరణ్ అబ్బవరం హీరోయిన్ శ్రీ గౌరీప్రియ జోడీగా దర్శకుడు రవి నంబూరి తెరకెక్కించిన ప్రేమ కథా చిత్రమే 'చెన్నై లవ్ స్టోరీ'. డీసెంట్ బజ్ నడుమ విడుదలైన సినిమా సాలిడ్ ఓపెనింగ్స్ సాధించి బాక్సాఫీస్ దగ్గర అదరగొడుతుంది. అయితే ఈ సినిమా కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యూఎస్ మార్కెట్‌లోనూ మంచి వసూళ్లతో నిలకడగా పెర్ఫామ్ చేయడం విశేషం. ఇలా సినిమా లేటెస్ట్‌గా హాఫ్ మిలియన్ మార్క్ మైల్ స్టోన్‌ని చేరుకొని అదరగొట్టింది. వీక్ డేస్‌లో కూడా డీసెంట్ పెర్ఫామెన్స్‌తో చెన్నై లవ్ స్టోరీ వెళ్లడం మంచి విషయం. ఫైనల్‌గా ఎక్కడ వరకూ వెళు తుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించగా నేషనల్ అవార్డు విన్నర్ సాయి రాజేష్ కథ, కథనం, నిర్మాణం కూడా అందించారు. అలాగే తనతోపాటుగా 100 పర్సెంట్ స్ట్రైక్ రేట్ ఉన్న మరో నిర్మాత ఎస్‌కేఎన్ కూడా నిర్మాణం వహించారు.

## హాట్ స్టార్!




# టాక్సిక్.. ట్రైలర్ లాంచ్‌కు రెడీ



యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్. ఈ సినిమా నుంచి భారీ అప్ డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్ ప్లాన్ చేస్తోందట.

ఆగస్టు 8న బెంగళూరులో ఈవెంట్ జరగనున్నట్లు టాక్. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా మీట్ ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తోపాటు ఐదుగురు హీరోయిన్లు మీడియా మీట్‌కు హాజరవుతారట. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. భారీస్థాయిలో రానున్న చిత్రాన్ని కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఒకేసారి చిత్రీకరించారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న 'టాక్సిక్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పాటలు నెట్టింట వైరల్ కాగా.. ట్రైలర్‌తో సినిమా అంచనాలు రెట్టింపు చేయాలని టీమ్ భావిస్తోంది. ఇదిలావుంటే.. సినిమాలో బలమైన ఎమోషన్స్ ఉన్నాయని యశ్ అన్నారు. థియేటర్‌లో అందరూ ఆశ్చర్యపోతారన్నారు.

యాక్షన్ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమని.. 'టాక్సిక్'లో హాలీవుడ్ స్టంట్ కోఆర్డినేటర్ జేజే పెర్రీ రూపొందించిన యాక్షన్ సీక్వెన్సులు సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. ఇందులో రాకింగ్ స్టార్‌కు జోడీగా తారా సుతారియా, నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ మెరవనున్నారు.



# రిషబ్‌కు ఐఎఫ్ఎఫ్ఎం అవార్డు

'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి. తాజాగా ఆయనకు అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం దక్కింది. ఆస్ట్రేలియాలోని 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్' 2026లో 'లీడర్ షిప్ ఇన్ సినిమా' అవార్డుకు రిషబ్ ఎంపికయ్యారు. ఆగస్టు 13న మెల్బోర్న్‌లో జరిగే వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాన్ని అందుకోనున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కథలను ప్రపంచానికి చాటిచెప్పినందుకు ఐఎఫ్ఎఫ్ఎం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అరుదైన గౌరవం దక్కడంపట్ల రిషబ్ ఆనందం వ్యక్తం చేశారు. "ఈ అవార్డుకు ఎంపికకావడం ఎంతో గర్వంగా భావిస్తున్నాను. సంస్కృతి, సంప్రదాయాలను చూపించడానికి నేను ఎప్పుడూ కథలనే మార్గంగా ఎంచుకుంటాను. మన మూలాలకు సంబంధించిన కథలు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరడం ఎంతో సంతోషాన్నిస్తోంది. మెల్‌బోర్న్ వేడుకల్లో తోటి సినీ ప్రముఖులు, ప్రేక్షకులతో కలిసి పాల్గొనేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు.